కందుల నారాయణరెడ్డికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మార్కాపురం నియోజకవర్గ టీడీపీ మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్పా రంగసాయి యాదవ్, హనుమంతునిపాడు మండలం ఐటీడీపి కోఆర్డినేటర్ కూదలి రోశయ్య, యువ నాయకులు గాయం కృష్ణారెడ్డి, సాని కొమ్ము వెంకటేశ్వరరెడ్డిలు కలసి మార్కాపురం పట్టణంలో కందుల నారాయణరెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కందుల నారాయణరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి వారిని అభినందించారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు అందించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని ఇందిరాకాలనీలోనీ పీహెచ్సి నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యసిబ్బంది విధులకు వస్తున్నారా.. లేదా..? అనీ ఆరా తీశారు. విధులు పట్ల అలసత్వం వహిస్తే ప్రభుత్వ ఉన్నత ఆరోగ్య అధికారులకు నివేదిక అందజేస్తానని అన్నారు. రికార్డులను పరిశీలించి, రోగులకు, గర్భిణీలకు, మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్స్ కు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వసతులైన రక్త పరీక్ష కేంద్రాన్ని, ల్యాబ్ టెక్నీషియన్ కేంద్రాన్ని, మెడికల్ స్టోరేజ్ రూములను పరిశీలించారు. చేశారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యమే మహా భాగ్యమని ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని అన్నారు. ఆరోగ్య కేంద్రల ద్వారా పట్టణంలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా కృషి చేయాలని వైద్య అధికారులకు కోరారు. తనిఖీ సమయంలో డాక్టర్ ఫణి కుమార్ ఉన్నారు.

నారాయణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్లో ఆయన స్వగృహం నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కొనకనమిట్ల మండలం టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై నారాయణ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో

మార్కాపురం నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు గొట్లగట్టు సర్పంచ్ పేరుకే సుకుదేవ్ టిడిపి జిల్లా సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి బచ్చల కొరపాడు మాజీ సర్పంచి కోనంకి సాల్మన్ ముప్పా కాటమరాజు జవ్వాజి భాషాపతి నాయుడు వెంకటయ్య పలువురు టీడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు నారాయణ రెడ్డికి పూలబోకే ఇచ్చిశుభాకాంక్షలు తెలిపారు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆకాంక్షించారు.

కంటి ఆపరేషన్ల కోసం శంకర్ కంటి ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొనకనమిట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు గ్రామాల నుంచి 25 మందిని గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇరువురిని మొత్తం 27 మందిని కంటి ఆపరేషన్ల కొరకు గుంటూరు జిల్లా చిన్న కాకాని శంకర ఆసుపత్రికి తరలించినట్లు వైద్యాధికారి ఎస్వీ బాలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు వీరందర్నీ శంకర్ కంటి ఆసుపత్రి వారి బస్సులో ఎక్కించి పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సురేఖ పీహెచ్ఎం శైలజ హెల్త్ సూపర్వైజర్ ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగుతో వ్యాధుల నియంత్రణ

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకృతి సాగుతూ పండించిన వరి ధాన్యముతో వ్యాధుల నియంత్రణ సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు .క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన రామభద్రాపురం, నాగంబొట్ల వారి పాలెం గ్రామాలలో పర్యటించి ప్రకృతి సాగు ద్వారా రైతులు పండించిన దేశవాళి పంట కాలా బట్టి వరి పంటను పరిశీలించారు. ఆయన కైపు సుబ్బారెడ్డి రైతు పండించిన పంటను పరిశీలించి మాట్లాడుతూ ప్రకృతి సాగు ద్వారా దేశవాళీ వరి వంగడమైన కాలా బట్టి నల్లబియ్యం పంట వల్ల వ్యాధులు దూరమవుతాయని ఆయన తెలిపారు. ప్రజలు నల్లబియ్యం వాడడం వల్ల క్యాన్సర్, నొప్పులు, గుండె జబ్బులు దూరమవుతాయని ఆయన తెలిపారు. నల్ల బియ్యం రకం వరి వంగడం మన ప్రాంతంలోని అన్ని నేలల్లో పండించవచ్చని ఆయన తెలిపారు. ఒక పర్యాయం అజోల్లా వేస్తే ఎరువు వేయ వలసిన అవసరం లేకుండా సరిపోతుందని ఆయన తెలిపారు. పైరు ఐదు అడుగుల ఎత్తు వరకు ఉంటుందని, దీని కంకి 7 అంగుళాల వరకు పెరుగుతుందని, ఎకరాకు 8 క్వింటాళ్ల దిగుబడి లభిస్తుందని ఆయన తెలిపారు. నల్ల బియ్యం ధాన్యం ధర 10,000 రూపాయల వరకు ఉంటుందని, కిలో బియ్యం 120 రూపాయలు ఉందని ఆయన తెలిపారు. ఒక ఎకరానికి రైతుకు 50 వేల రూపాయల వరకు లాభం చేకూరుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సాగు మండల ఇంచార్జ్ పి నరసింహులు, గ్రామ వ్యవసాయ సహాయకులు డి.శ్రీను, రైతులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన

విశాలాంధ్ర-దర్శి : దర్శి పరిధిలోని ఆటో డ్రైవర్లకు ప్రమాదాలు బారిన పడకుండా దర్శి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి.రవికుమార్ అవగాహనా కలిపించారు. ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపు రాదని అట్లు నడిపినచో జైలు శిక్ష మరియు జరిమానా నిధిస్తామని హెచ్చరించారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడిపినచో వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పరిమితికి మించిన ఎక్కువ మంది వాహనంలో ఉండినచో జరిమానా విధిస్తా మని ఆటో డ్రైవర్లకు అవగాహన హెచ్చరించారు ఈ కార్య క్రమంలో ఎంవిఐ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా జగనన్న ప్రభుత్వం

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : దివ్యాంగులకు అండగా జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని అంబేద్కర్ భవనంలో దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ఉపకరణాల అందజేతకు అర్హులను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు సమాజంలో అన్ని విధాలుగా అభివృద్ధి సాధించేలా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దివ్యాంగుల సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చట్టపరంగా దివ్యాంగులకు వర్తించే హక్కులను అమలు చేస్తామన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 64 వేల మందికి పైగా దివ్యాంగులు ఉన్నారని ఆయన వివరించారు. వీరి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, మరిన్ని స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని కోరారు. దివ్యాంగులకు ఇళ్ళు, పింఛన్లు తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైకల్యాన్ని అధిగమించి అన్ని రంగాలలో ముందడుగు వేస్తున్న దివ్యాంగులే నిజమైన సూపర్ హీరోలు అని వ్యాఖ్యానించారు. సచివాలయ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు సైతం దివ్యాంగులకు అండగా ఉంటారని తెలిపారు. దివ్యాంగులకు సంక్షేమ కార్యక్రమాల అమలులో పారదర్శకతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. నీత్ అయోగ్ ద్వారా భారత ప్రభుత్వ న్యాయ శాఖ ఆధ్వర్యంలో అలంకో సంస్థ సహకారంతో దివ్యాంగులకు ఉపకరణాల గుర్తించే శిబిరాన్ని నిర్వహించినట్లు చెప్పారు. బ్యాటరీ అపరేటేడ్ ట్రై సైకిళ్ళు, కుత్రిమ అవయవాళ్లు, చెవిటి మిషన్లు, సంక కర్రలు, అంధుల చేతి కర్రలు వీటన్నింటిని గుర్తించి అర్హులైన వారికి అందిస్తామన్నారు. 2020 జనవరి 21వ తేదిన యర్రగొండపపాలెంలో నిర్వహిం చిన క్యాంపుకు సంబంధించి 73 ఉపకరణాలు రావాల్సి ఉందన్నారు. వాటికి సంబంధించి రూ.12 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. వాటిని తానే చెల్లించి డిసెంబర్ లో ఉపకరణాలు పంపిణీ చేస్తామని మాట ఇచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కొందరు దివ్యాంగులు ట్రై సైకిళ్లు కోరిన నేపథ్యంలో వాటిని ఏడు మందికి పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుకునే ఐదుగ్గురు అంధ విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి అర్చన, అలంకో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి రోజాకు దద్దాల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మంత్రి ఆర్కే రోజా జన్మదిన వేడుకలు సందర్భంగా శుక్రవారం హనుమంతుని పాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ మరియు వెలిగండ్ల మండల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మండల జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మర్యాదపూర్వకంగా మంత్రి రోజాను కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

బీజేపీ కో కన్వీనర్గా శ్రీనివాస్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గం బిజెపి కో కన్వీనర్గా తిప్పలూరి శ్రీనివాస్ను శుక్రవారం నియ మించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ కో కన్వీనర్ పదవి ఇచ్చి నందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, ప్రకాశం జిల్లా ఇంచార్జ్ పి.రవిశంకర్, జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, బిజెపి కనిగిరి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి. వెంకట రమణయ్య, బిజెపి జిల్లా పదాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మిరపకు తెగులుతో లబోదిబో మంటున్న రైతులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈ ఏడాది వర్షాలు కురవడంతో రైతులు మిరప పంటపై ఆసక్తి చూపారు. మార్కెట్లో మిర్చి ధర ఆశాజనకంగా ఉంది. తమకు లాభాల పంట పండుతుందని ఆశించారు. అయితే తెగులు రావడంతో రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్లుఅయింది. ముండ్లమూరు మండలంలోని పులిపాడు, ఉలగల్లు, వేముల. కమ్మవారిపాలెం, ఈదర, భీమవరం, ఉమామహేశ్వరపురం, పూరి మెట్ల, తమ్మలూరు, నాయుడుపాలెం, ముండ్లమూరు, వేంపాడు, మారెళ్ళ, సుంకర వారి పాలెం, నూజిల్లపల్లి, తదితర గ్రామాలలో (1658 హెక్టార్లు) 4150 ఎకరాలలో మిర్చి పంట అధికంగా సాగు చేశారు. మిర్చి పంటకు బొబ్బర తెగులు సోకి ఆకులు ముడుచుకు పోతున్నాయి. వైరస్ సోకడంతో పూత పిందే లేకుండా పోతున్నాయి. పూత పిందే వచ్చిన పంటకు తెగుళ్లు రావడంతో కాయ పెరగకుండా రాలిపోతుంది. అన్నదాతలు పురుగుమందులు పిచికారి చేస్తున్న ఫలితం లేదని రైతులు వాపోతున్నారు .మిరప పంట సాగులో మెలుకువలు తెలిపే ఉద్యానవన శాఖ అధికారులు అందుబాటులో ఉండి సలహాలు ఇవ్వకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మిరప పంటల లో తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు.

తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది
బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, రైతు

పసుపుగల్లు(తీవ్రమైనవర్షాభావ పరిస్థితుల సైతం 4ఎకరాలలో మిరప పంటను సాగు చేశాను. ఇప్పటివరకు ఎకరాకు 75 వేలు లెక్కన 4ఎకరాలకు 3 లక్షలు ఖర్చు పెట్టాను. అయితే ప్రస్తుతం బొబ్బర తెగులు రావడంతో నష్టపోయే అవకాశం ఉంది.

తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయాలి

దర్శి నియోజకవర్గ ఎన్నికల అధికారి

విశాలాంధ్ర-ముండ్లమూరు : తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందిస్తున్నామని దర్శి నియోజకవర్గ ఎన్నికల అధికారి లోకేశ్వరరావు తెలిపారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముసాయిద ఓటరు జాబితాలో పొరపాట్లు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చు అన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా పరిశీలించి అందులో ఏమైనా తప్పులు, పొరపాట్లు ఉంటే సంబంధిత ఏఈఆర్ఓ, ఈఆర్ఓ, బిఎల్ఓల, లేదా నియోజక వర్గ ఎన్నికల అధికారికి సంబంధిత ఫారంతో డిసెంబర్ 9వ తేదీ లోపు అందజేయాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని ఆయన పేర్కొ న్నారు. చనిపోయిన లేదా శాశ్వతంగా వేరే ప్రదేశానికి మారిన వారి ఓట్లు తొలగించడానికి ప్రత్యేక ఫారాలను విడివిడిగా ఇవ్వాలని కోరారు. ఆ సవరణలో అన్ని పూర్తయిన తర్వాత ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా జనవరి 5న ఓటర్ జాబితా ప్రసరింపబడుతుందని చెప్పారు. ఒకే ఫోటో ఇద్దరు వ్యక్తులపై నమోదైనప్పుడు వాటిని ప్రాథమిక విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలన్నారు. ఒక ఓటరు రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉంటే వారికి నోటీసు పంపి వారు ఏ చిరునామా సంబంధించిన ఓటు హక్కును వినియోగించుకుంటారో వివరాలు తెలుసుకొని ఒక దగ్గర మాత్రమే ఓటు వినియోగించు కునేటట్లుగా చర్యలు తీసుకోవాలని ఏఆర్ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దర్శి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ పి శేషగిరిరావు, బిఎల్వోలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గిద్దలూరు నియోజకవర్గ కన్వీనర్గా ఆనంద్

విశాలాంధ్ర-బేస్తవారిపేట : ఎంఆర్పీఎస్ గిద్దలూరు నియోజకవర్గ కన్వీనర్గా బేస్తవారిపేటకు చెందిన భూదాల ఆనంద్ మాదిగ ఎంపికయ్యారు. కంభంలో జరిగిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ప్యానల్ గిద్దలూరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో ముఖ్య అతిథి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కోటి మాదిగ హాజరై మండలాల వారీగా నూతన కమిటీలను ప్రకటించినట్లు ఆయన తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గ కన్వీనర్ గా బుదాల ఆనంద్ మాదిగ, బేస్తవారిపేట మండల అధ్యక్షుడిగా వేశపోగు భరణి మాదిగ, అధికార ప్రతినిధిగా గుర్రం ఆనంద్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా చల్లగాలి సురేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా గొట్టం సాగర్ మాదిగ, సోషల్ మీడియా కన్వీనర్ గా మట్టేమల్ల ప్రవీణ్, మండల మహిళ అధ్యక్షురాలిగా పత్ర ప్రియాంక మాదిగ, మహిళా ఉపాధ్యక్షురాలిగా కర్ర సుధా రాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంఆర్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం ప్రారంభం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం నుంచి మాలధార స్వాములకు అన్నదానం (భిక్ష) ప్రారంభించినట్లు దేవాలయ కార్యదర్శి ఆర్ మహేశ్వరరావు తెలిపారు. అయ్యప్ప మాలధార స్వాములకు 2024 జనవరి 5 వరకు అన్నదానం (భిక్ష) ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అయ్యప్ప మాలధార స్వాములు భిక్షను సద్వినియోగం తీసుకోవాలని కోరారు.

తెలుగు భాషను కాపాడుకుందాం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాల నాలుగవ రోజు కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ కవి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఆంధ్ర ప్రజల పైన ఉందని తెలుగు సాహిత్యాన్ని దశ దిశలు ఎంతో వ్యాపింప చేసిన మహాకవులు తెలుగు పండితులు పుట్టిన ఈ నేలపై తెలుగు భాష విశ్వవ్యాప్తమైందని ఇప్పటి తరానికి తెలుగు భాష మీద ఆసక్తి పెంచే విధంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. జెవివి గయాజ్ మాట్లాడుతూ తెలుగు ప్రాంత కవులు మంచి సేవలను అందిస్తున్నారని యువ కవులను ప్రోత్సహించాల్సిన నైతిక బాధ్యత వీరిపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు కొండ్రెడ్డి నాగిరెడ్డి, బృంగి సుబ్రహ్మణ్యం, రవి, అంబంటి పోలిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, పాపారాయుడు, ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థిని అంకాళేశ్వరి గోపాలకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబాంటి పోలిరెడ్డి వ్రాసిన జ్ఞానం భక్తి మోక్షానికి మార్గం, కొండ్రెడ్డీ వెంకటేశ్వరరెడ్డి రచించిన నాగేటి గోడు అనే పుస్తకాలను ఆవిష్కరించారు.

21నుంచి టీడీపీ సమావేశాలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గములోని దర్శి, కురిచేడు, దొనకొండ, ముండ్లమూరు, తాళ్లూరు మరియు దర్శి టౌన్ లలో ఈ నెల 21 వ తేది మంగళవారం నుండి 24 తేది వరకు ఆయా మండల, పట్టణ కేంద్రాలలో తెలుగుదేశం పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశములు నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశాలలో మండల, పట్టణ పూర్తి స్థాయి కమిట, అనుబంధ కమిటీల ఎంపిక జరుగుతుందని ఈ సమావేశాములకు ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి హాజరవుతారని ఈ సమావేశాలకు పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఒక ప్రకటనలో బ్రహ్మం చౌదరి తెలిపారు.

తర్లుపాడు గ్రంథాలయంలో కవిసమ్మేళనం - క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-తర్లుపాడు : తర్లుపాడుశాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా గ్రంథ పాలకుడు పివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కవిసమ్మేళనము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యా యులు పీకోటి మోహన్ కవిసమ్మేళనంనాకు ఉపాధ్యాయులు కోటి మోహన్రావు, శాస్త్రి, రమేష్ బాబు పాల్గొన్నారు. వీరు ఈ సందర్భంగా కవుల గురించి విద్యార్థి, విద్యార్థులకు వారి ప్రతిభను గురించి వివరించడం జరిగినది తదుపరి గ్రంథాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడంకూడా జరిగినది,ఈ క్విజ్ పోటీలో తర్లు పాడు, చెన్నారెడ్డి పల్లె, మిర్జా పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు, లూథరన్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు సుమారు 50 మంది పాల్గొన్నారు.

సుబ్బరాయుడుకు నివాళుర్పించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం కొత్త ఏరువారిపల్లె గ్రామ నివాసి వీరారెడ్డి సుబ్బరాయుడు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ క్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి,సర్పంచ్ దమ్ము వెంకటయ్యలు సుబ్బారాయుడు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ తో గ్రామ పెద్దలు నివాళులర్పించారు.

బీజేపీ ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్గా యోగయ్య యాదవ్

విశాలాంధ్ర-ఒంగోలు : బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి రాష్ట్రములోని అన్ని నియోజక వర్గాల కు అసెంబ్లీ కన్వీనర్ లను నియమించటం జరిగింది. బిజెపి ఒంగోలు అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ గా తిరిగి యోగయ్యయాదవ్ను నియమించారు. ఈ సందర్భంగా యోగయ్యయాదవ్ మాట్లాడుతూ తనపైన ఎంతో నమ్మకము తో భాద్యతలు అప్పజెప్పిన పురంధేశ్వరి సూచనలతో రాష్ట్రములోని అరాచక. అహంకార, అవినీతి, అసమర్థ, వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడతానన్నారు. రాబోవు సాధారణ ఎన్నికలలో ఒంగోలు అసెంబ్లీ లో బిజెపి విజయ దుందుభి మోగించి కాషాయ జెండా రెప రెప లాడేవిధముగా పని చేస్తానని తెలియ చేస్తూ అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి కృత్ఞతలు తెలిపారు.

నర్సింగ్ కోర్సుపై అవగాహన

విశాలాంధ్ర-కొమరోలు : శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెరియర్ గైడెన్స్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం కొమరోలు నందు పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కోటేశ్వరరావు, సుప్రియలు కళాశాలకు వచ్చి

విద్యార్థినీ విద్యార్థులకు నర్సింగ్ కోర్సు అంశాలతో పాటు ఆరోగ్య రంగంలో ఎలాంటి ప్రొఫెషనల్ కోర్సులు ఉన్నాయో తెలియజేసి విద్యార్థుల సమస్యలకు పరిష్కార మార్గాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి స్థానిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చైతన్యని మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్కి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాసులు మరియు కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు కెరీర్ గైడెన్స్ నిర్వాహకులు అబ్బూరి అల్లూరయ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా ఉపాధిహామీ పథకం

సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీర భద్రాచారి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కేంద్ర ప్రభుత్వం పేదల లకోసం ప్రతిష్టాత్మకంగా కోట్లాది రూపాయలతో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం నేడు రాష్ట్ర ప్రభుత్వం అనవసరపు జోక్యం, ఇష్టారాజ్యం తీరుతో పథకం ఉద్దేశ్యం నీరు కారి పోవడమే కాక అవినీతికి నిలయమై పోయిందని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీర భద్రాచారి విమర్శించారు. స్థానిక సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుచిత నిర్ణయాలతో కేంద్రం పథకం నిర్వహణలో నిర్ణయించిన మార్గదర్శకాలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తూ పంచాయితీల ప్రమేయాన్ని తగ్గిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. సచివాలయ వ్యవస్థ పేరుతో పంచాయితీల అధికారాలకు,భాద్యతలకు గండి కొడుతున్న తీరులో భాగమే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లును సచివాలయం పరిధిలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇప్పటికే సచివాలయం సిబ్బంది పంచాయితీతో మాకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారని, దీనికి మండల, జిల్లా అధికారులు వంత పాడుతున్నారని అన్నారు.ప్రభుత్వం తన నిరంకుశ విధానాలు విడనాడాలని, పంచాయితీరాజ్ చట్టం,ఉపాధి హామీ చట్టం విధి విధానాలకు వక్ర భాష్యం చెప్పడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రామ సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, మోజేస్, ప్రభావతి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన **Axis Bank Limited**, Guntur బ్రాంచ్ వారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి పత్తి పాండు రంగయ్య గారికి ది.18-11-2021న విక్రయ దస్తావేజు నెంబరు 5830/2021 యస్.ఆర్.ఓ. కంభం ద్వారా దూపాటి వెంకట లక్ష్మీదేవి గారి వలన విక్రయం పొందియున్నారు. సదరు పాండు రంగయ్య గారు అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు అయిన ద.నెం.1373/2009 యస్.ఆర్.ఓ.కంభం గల దార్యు మెంటు పోయినదని, దొరకలేదని తెలిపియున్నారు. కావున ఎవరికైనా పోయిన దస్తావేజుపై గాని, షెడ్యూలు ఆస్తిపై గాని, మంజూరు చేసిన ఋణంపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలు వున్నచో 7రోజుల లోపు వ్రాతపూర్వ కంగా ఈక్రింది అడ్రస్కు తెలియజేయ వలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్ఫలితస్థిగా భావించి లోను మంజూరు చేయబడునని మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు వగైరాలు నాక్లయింటు హక్కులను బైండు చేయజాలవు.

షెడ్యూలు: ప్రకాశం డి॥, మార్కాపురం రి.డి॥, కంభం సబ్.డి॥, బేస్తవారిపేట(మం), పాపాయిపల్లె గ్రామ సర్వే నెం.24-3 యు.1-69సెంట్లు, ఐలాకలోని డోర్.నెం. 1-115నకు తూర్పు వైపు సమీపంలో గల ప్లాట్ నెం.3లో చ.గ.97-22 స్థలమునకు **హద్దులు తూర్పు:**ప్లాట్ నెం.14. **దక్షిణం:**రోడ్డు. **పడమర:** రోడ్డు. **ఉత్తరం:** అ.20లు వెడల్పుగల రోడ్డు.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

IN THE COURT OF THE HONOURABLE II ADDITIONAL DISTRICT JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT MEDCHAL
I.A.No. 229 OF2023
IN
O.S.No. 750 OF 2013

Between:
S.V. Shankar Reddy ...Petitioner/Plaintiff
And
Sada Narsimha Reddy and others ...Respondent/Defendant No.1 to 190

Please take Notice, that the above Implead petition (I.A.No. 229 OF 2023) filed by the petitioner/ Plaintiff against the Respondents/ Defendants No. 1 to 190. The Main Suit O.S.No. 750 OF 2013, for Specific Performance filed by plaintiff in respect of land admeasuring Ac. 7-00 guntas in survey no. 36 to 38, 40/6 and 285 to 288 situated at Jeedimetla Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District and the same stands posted to 24-11-2023 for appearance of Respondents / Defendants Nos. 90, at 10:30 A.M in the above court. If Respondents / Defendants Nos. 90, fails to attend the above court either in person or through Advocate on the said date, the matter will be heard and decided in your absence and exparte orders will be passed against you.

1. Sri Varikuntla Venkata Krishnaiah, S/o. Sri V.Venkata Ratnam, R/o.H.No.35-3-69(372D), CRP Quarters Road, Devuducheruvu, Ongole, Prakasam Dist. (Respondent No. 90/ Defendant No. 90)

(BY ORDER OF THE COURT)
Sd/- M/S. R. VISHNU VARDHAN REDDY
ADVOCATE
Hyderabad. Ph.No. 9493799915.

19న మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - దొనకొండ: స్థానిక సాయి విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 19వ తేది ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ గొరి గొర్ల ఉషామురళీ తెలిపారు. ఎంపీపీ మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిబిరంలో గుంటూరు పెదకాకానికి చెందిన శంక కంటి వైద్యశాల నిపుణులు పాల్గొని పరీక్షలు చేసి అవసరమైన వారికి శస్త్ర చికిత్సకు చేయిస్తారన్నారు. ఈ చికిత్సకు వైఎస్ఆర్ వైద్య సేవా పథకం వర్తిస్తుందన్నారు. ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఓటరు కార్డు జెరాక్స్ కాపీలను మరియు కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్‌తో శిబిరానికి రావాలన్నారు. ఈ అవకాశాన్ని దొనకొండ, కురిచేడు, దర్శి మండలాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కోరారు.

ఆనంద ఆశ్రమంలో నాగుల చవితికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో నాగుల చవితి పండగ సందర్భంగా నాగేంద్ర స్వామికి భైరవానంద స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శత నామావళి పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయవాదిగా గోన ప్రతాప్

విశాలాంధ్ర-వెలిగండ్ల : అమరావతి హైకోర్టు నందు వెలిగండ్ల మండల గుడిపాటి పల్లి గ్రామానికి చెందిన గోన దేవిడ్ తల్లి సుజనమ్మ దంపతులకు జన్మించిన గోన ప్రతాప్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన ఒకటో తరగతి నుండి 10 వరకు గుడిపాటిపల్లి స్కూల్ నందు నందు ఇంటర్మీడియట్ కనిగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆపైన చదువు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు బిఏ బీఈడీ సిద్ధార్థ కాలేజ్ కావలిలో లాయర్‌గా ఎన్ఎస్ లా కాలేజీ మార్కాపురం నందు పూర్తిచేసి నేడు పట్టభద్రునిగా ఆంధ్ర రాష్ట్రం లోని అమరావతి నందు గల హైకోర్టులో నేడు ప్రమాణ స్వీకారం చేశారు. కష్టనష్టాలను ఎదుర్కొని నేడు ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజల మన్ననలు పొందుతున్నారు. లాయర్ గానే కాక ప్రజా జీవితంలో వెలిగండ్ల తెలుగుదేశం పార్టీ నందు మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అభాగ్యులు ఆయన చెంతకు వచ్చినప్పుడు వారి బాధను తన బాధగా స్వీకరించి నిత్యం సేవలందిస్తున్నారు లాయర్ కావడం పట్ల వారి కుటుంబీకులు స్నేహితులు బంధువులు పలువురు అభినందనలు తెలిపారు.

మంత్రి రోజాకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ దంపతులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మంత్రి ఆర్కే రోజా జన్మదిన వేడుకలు సందర్భంగా శుక్రవారం హనుమంతుని పాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి మరియు వారి దంపతులు ఒంగోలు పట్టణ ఏడిఈ గాయం వినయ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా మంత్రి రోజాను కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ట్రై సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నియోజకవర్గంలోని 7 మంది దివ్యాంగులకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ట్రై సైకిల్ లను పంపిణీ చేశారు. క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో త్రిపు రాంతకం, పుల్లలచెరువు, యర్రగొండపాలెం, దోర్నాల మండలాలలోని 7 మందికి ట్రై సైకిల్ లను అందజేశారు. విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాలు ఇవ్వట ంతో పాటు వారిని అన్ని విధాలా ఆదుకోవటానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని మంత్రి సురేష్ అన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పీసీపల్లి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం 10:30 గంటల నుండి సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో శ్రీని వాసులు రెడ్డి తెలిపారు. ఎంపీటీసీలు సర్పంచులు మండల అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని అన్ని శాఖల అధికారులు తమ శాఖపరమైన పూర్తి సమాచారంతో హాజరుకావాలని తెలియజేశారు.

నేడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారోత్సవాలు

విశాలాంధ్ర-పామూరు : అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు జరుగు సమావేశంను విజయవంతం చేయాలని చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబు రైతులను కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి (బన్నీ), డిసిఓ పి.రాజశేఖర్ సీఈఓ వై.ప్రకాష్, ఏజీఎం శైలజ పాల్గొంటారు. జయవంతం చేయాల్సిందిగా చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబు కోరారు.

26 నుంచి జిల్లాలో 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర'

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఈ నెల 26వ తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 26వ తేదీ వరకు జిల్లాలో "వికసిత్ భారత్ సంకల్పయాత్ర" కార్యక్రమాన్ని అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వంచే జిల్లా ప్రభారి (ఇంఛార్జి) అధికారిగా నియమించబడిన సెన్సస్ ఆపరేషన్ డైరెక్టర్ ఎం. రామచంద్రుడు (ఐ.ఏ.ఎస్) జిల్లా కేంద్ర సెన్సస్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ ఏ.ఎ.ఎస్. దినేష్ కుమార్‌తో కలిసి ఈ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. తొలుత ఈ సంకల్ప యాత్రకు నోడల్ అధికారిగా ఉన్న జడ్.పి. సి.ఈ.ఓ.. జాలిరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. అనంతరం జిల్లా ప్రభారి ఎం.రామచంద్రుడు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 రకాల సంక్షేమ పథకాలను సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని నిర్ణయించిందన్నారు. దీనికోసం ప్రతి రాష్ట్రానికి అధికారులను నియమించిందన్నారు. ఈ క్రమంలో రెండు జిల్లాలు లేదా మూడు జిల్లాలకు ఒక ప్రభారి అధికారిగా నియమించారన్నారు. ఆ ప్రకారం కృష్ణా, ప్రకాశం జిల్లాలకు తాను జిల్లా ప్రభారి అధికారిగా నియమించబడినట్లు చెప్పారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేస్తున్న 17 సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సరిగా వినియోగించుకుంటున్న లేదో పరిశీలించి ఇంకా ఎవరైనా అర్హులై ఉండి లబ్ధి పొందకపోతే వారిని గుర్తించి సంక్షేమ పథకాలను అందజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అంతేకాకుండా ఆ సంక్షేమ పథకాల వివరాలను ప్రజలందరికీ విస్తృతంగా తెలియజేసి వారిలో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయవలసి ఉంటుం దన్నారు. ఈ సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారుల విజయగాథలను వివరిస్తూ వాటిని పక్కాగా డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. రెండు నెలలు జరగనున్న ఈ కార్యక్రమానికి జిల్లాకు ఏడు వాహనాలను కేటాయిస్తారని, కేటాయించిన గ్రామాలన్నీ తిరిగి సంక్షేమ పథకాలు ఎలా వివరించాలో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని, అన్ని స్థాయిల్లోనూ కమిటీలు ఏర్పాటు చేయడంతోపాటు శిక్షణా తరగతులు ఎలా అమలు అవుతున్నా యో పర్యవేక్షిస్తామన్నారు. గ్రామ సభల నిర్వహణకోసం ఉత్సవ కమిటీలను ప్రచారం మరియు ఆహ్వానం కోసం స్వాగత కమిటీలను, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర పోటీల నిర్వహణ కోసం సాంస్కృతిక కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ యాత్ర కార్యక్రమాన్ని జిల్లాలో సజావుగా ఈ యాత్ర కార్యక్రమాన్ని జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో 40 మందితో, మండల స్థాయిలో ఐదుగురితో, పట్టణ స్థాయిలో ఐదుగురితో, గ్రామ స్థాయిలో 15 మందితో కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ మొత్తం కార్యక్రమానికి జడ్.పి. సి.ఈ.ఓ.ను నోడల్ అధికారిగా, జడ్.పి. డి.ఈ.ఓ.ను లైజనింగ్ అధికారిగా, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారిని ఈ యాత్రా కార్యక్రమాలకు కన్వీనర్‌గా నియమించనున్నారు. జడ్.పి. కార్యాలయంలో ఆరుగురు సభ్యులతో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఇంఛార్జి అధికారికి కలెక్టర్ వివరించారు.

పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే నిర్వహించటం జరుగుతుందని ఎస్పీ మల్లిక గర్గ్ తెలిపారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి సదా కృషి చేస్తున్న జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ సిబ్బంది యొక్క వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన సమస్యలను పరిష్కరించటానికి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్-డేను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది వారి యొక్క సస్పెండ్ నుండి రిలీవ్, బదిలీ మరియు ఇతర సమస్యలు గురించి ఎస్పీకి విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను సవివరంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి, వాటికి తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను విన్నవించిన వెంటనే వాటిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో బి.మరియదాసు, డిపిఓ యం.సులోచన, ఆర్ఐ శ్రీహరి రెడ్డి,స్పందన ఎస్సై శ్రీనివాసరావు మరియు డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

దేశంలో, రాష్ట్రంలో అసమర్థ పాలన

సిరివెళ్ల ప్రసాద్

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, కేంద్రంలో ప్రధాని మోడీ అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాల ఫలితంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని దీంతో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అఖిలభారత కాంగ్రెస్ కమిటీ జాతీయ కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మోడీ హయాంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాలన కొనసాగుతుందని ఇలాంటి సంఘటనలు దేశానికి ఏ మాత్రం మంచిది కాదని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కూడబెట్టిన దేశ సంపద లైన బిఎస్ఎన్ఎల్, రైల్వే, పౌర విమానయ శాఖ, పోస్టల్ ,హిందుస్థాన్ పెట్రోల్ కెమికల్ కార్పొరేషన్ లతో పాటు ప్రధాన నౌకాశ్రయాలు తదితర లక్షల కోట్ల రూపాయల విలువైన జాతి సంపదను బిజెపి ప్రభుత్వం కారు చౌకగా ఆదానీ తో పాటు బహుళ జాతి సంస్థలకు కారు చౌకగా విక్రయిస్తుందని తీవ్రంగా విమర్శించారు. నేడు దేశంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని సంరక్షించుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ కోరుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి జమ్మూ కాశ్మీర్ వరకు చేపట్టిన భారత జోడోయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుండి లభించిన అపూర్వ స్పందన మరిచిపోలేనిదని కొనియాడారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న వినాశకర విధానాల వలన దేశంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. దేశం యావత్తు నేడు కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ వైపు చూస్తుందని అన్నారు. ఈ నెలలో జరగబోవు ఛత్తీస్గడ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించబోతుందని, అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ స్థానాలను గెలుచుకుని ప్రభుత్వ పథకాలు పగ్గాలు చేపట్టనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఏపిలో బిజెపి అంటే బాబు జగన్ పవన్ కళ్యాణ్ లాగా మారిపోయిందని ఎద్దేవ చేశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పశ్చిమ ప్రకాశం ఎడారి ప్రాంతంగా మారుతున్నప్పటికీ పాలకవర్గం ఏమాత్రం పట్టించుకోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఇప్పటికైనా ఈ ప్రాంతాన్ని కరువు మండలాలుగా ప్రకటించి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు ఛాయలు ఏర్పడడంతో ఈ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున వలసలు వెళుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే సంవత్సరం లోపు వెలిగొండ ను పూర్తి చేస్తామని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పూర్తి చేయకపోవడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. మరోవైపు ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు నేటికీ ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం వారిని మోసం చేయడమేనని అన్నారు. ఇప్పటికైనా ముంపు గ్రామాల బాధితులకు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల సంక్షేమమే తమ సంక్షేమం పదే పదే ప్రకటించే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో దళితులకు ఉన్న 23 సంక్షేమ పథకాలను రద్దుచేసి దళితులకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి, జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. కొండారెడ్డి, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి ,మల్లికార్జునరావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధి ఉంటే కమిటీతో సంబంధం లేకుండా వర్గీకరణ చేయాలి

రావినూతల కోటీ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : బిజెపి ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంటే యస్సీ వర్గీకరణ కమిటీతో సంబంధం లేకుండా చేయాలని యమ్మార్పియస్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటీ అన్నారు. త్రిపురాంతకం మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కోటీ మాదిగ మాట్లాడుతూ యమ్మార్పి యస్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రంహయ్య మాదిగ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లాలోని 8 నియోజక వర్గాల సమా వేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు భాగంగా త్రిపురాంతకం మండల కేంద్రంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1994 సంవత్సరంలో ఈదుముడి గ్రామంలో ఏ బి సి డి వర్గీకరణ జరగాలని యమ్మార్పి యస్ ఉద్యమం ఏర్పడింది. కొన్ని యేళ్ల వర్గీకరణ జరిగిన తరువాత అనేకమంది వర్గీకరణ ఫలాలు పొందగా సోదర సామాజిక వర్గం ఎస్సీ వర్గీకరణపై కోర్టును ఆశ్రయించిడంతో వర్గీకరణ నిలుపుదల చేశారు. ఒకానొక కాలంలో తెలుగు దేశానికి,కాంగ్రెస్,బీజేపీలకు మద్దతు తెలిపారు కానీ వారు మాదిగలను కేవలం ఓటు బ్యాంక్ గానే పరిగణిం చారు. బిజెపి ప్రభుత్వం 1982 నుండి వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం అనడమే తప్ప వర్గీకరణ చేయడానికి మొగ్గు చూపించడం లేదన్నారు. ఈ మధ్య కాలంలో జరిగిన మాదిగల విశ్వరూప ప్రధాని మోడీ పాల్గొని కేవలం రాజకీయ పరిణామాలు మాట్లాడారు కానీ వర్గీకరణ విషయానికి వస్తే కమిటీ వేస్తామని అనడం హాస్యాస్పదం అన్నారు. గతంలో రామచంద్ర రావు కమీషన్,ఉషమేరా కమీషన్ వునాయని అవన్నీ వర్గీకరణ చేయాలని నివేదిక ఇచ్చాయని అయన అన్నారు. అయితే ఈనెల 27న కుల గణన మొదలు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి బ్రమహయ్య మాదిగ నాయకత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈకుల గణనలో మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని మాదిగలు ఈ రాష్ట్రంలో అత్యధికంగా వున్నని నిరూపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో యమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు పీటర్ మాదిగ, స్టూడెంట్ పెడరేషన్ రాష్ట్ర నాయకులు త్రిపురా మాదిగ, ఉద్యోగ సంఘ నాయకులు కోటేశ్వరరావు,ప్రసాద్ మాదిగ విలాసరావు మాదిగ మండల కమిటీ నాగరాజు, సుధ, లాజర్, సుందరయ్య, చిన్న, మోసే, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కారుల సంస్మరణ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 4వ రోజు గ్రంథాలయ ఉద్యమ కారుల సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ యం. వెంకటేశ్వరరావు, వయోజన విద్యా ఉప సంచాలకులు పి. వెంకటేశ్వర రావు ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు స్టేట్ ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్ సినీ నటులు దన్నారపు మస్తాన్రావు పాల్గొని గ్రంథాలయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, పాతూరి నాగభూషణం, ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను వీక్షించటం జరిగింది. తదుపరి వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయ వ్యవస్థ కోసం ఉద్యమాలు చేసిన ప్రముఖులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రతి గ్రామంలోనూ ఉండవలసిన ఆలయ త్రయంలో ప్రధానమైనది గ్రంథాలయం. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని తెలియజేశారు. ప్రజా గ్రంథాలయమే ప్రజల విశ్వవిద్యాలయం. విజ్ఞానంతో పాటు సామాజిక చైతన్యానికి ఎంతగానో దోహద పడతాయని, అనేక కొత్త విషయాలు తెలుసుకోడానికి గ్రంథాలయాలు ఉపయోగపడతాయని, మంచి ఆలోచనలు కలిగించే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని విద్యార్థులు యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత భవిష్యత్తు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. తదుపరి విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించటం జరిగింది. తదుపరి ఉప గ్రంథ పాలకురాలు శ్రీమతి బొమ్మల కోటేశ్వరి మాట్లాడుతూ 18వ తేదీ స్టూడెంట్ టాలెంట్ షో పోటీ ఉంటుందని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంను విజయవంతం చెయ్యాలని కోరారు. తదుపరి ఈ రోజు జరిగిన పోటీలలో విజేత పేర్లను ప్రకటించాడు. క్విజ్ పోటీలు - సీనియర్స్ విభాగంలో మొదటి ప్రైజ్ - నారాయణ స్కూల్, రెండవ ప్రైజ్ - భాష్యం స్కూల్, మూడవ ప్రైజ్ - జీజీహెచ్ఎస్ స్కూల్, క్విజ్ పోటీలు - జూనియర్స్ మొదటి ప్రైజ్ - శ్రీ సూర్యా స్కూల్, 2వ ప్రైజ్ భాష్యం స్కూల్, 3వ ప్రైజ్ - అపెక్స్ స్కూల్, శుక్రవారం విద్యార్థులకు మారెళ్ళ వెంకటేశ్వర్లు సేవా ట్రస్ట్ ఆర్థిక సహకారంతో మారెళ్ళ సుబ్బారావు విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. వారికి గ్రంథాలయం తరపున ధన్యవాదాలు తెలియజేయడమైనది. గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, యం శ్రీనివాసులు, డి.సందీప్, పి.ఇమ్మానుయేలు, యం.శివకుమారి, న్యాయ నిర్ణేత దాసరి లక్ష్మి ప్రసాద్, రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య, నున్నా ఆంజనేయులు పాల్గొన్నారు.

కరువు నివారణ సహాయక చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : కృష్ణా జలాల పున పంపిణీ పై గెజిట్ నోటిఫికేషన్ రద్దుచేసి, కరువు నివారణ సహాయక చర్యలు చేపట్టాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవండ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో ఈనెల 20, 21 తేదీలలో విజయవాడలో జరిగే 30 గంటల నిరసన దీక్ష గోడ పత్రికలను ఆవిష్కరించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వల్ల రాష్ట్రంలోని 440 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాల్సి ఉండగా, కేవలం 101 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. పశ్చిమ ప్రకాశంలో వర్షాలు లేక కరువుతో పంటలు ఎండిపోయి విలవిలలాడుతుంటే జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడం చాలా దారుణమన్నారు. విజయవాడలో జరిగే 30 గంటల నిరసన దీక్షకు మన ప్రాంతం నుంచి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులు టిసిహెచ్ చెన్నయ్య, నియోజకవర్గ అధ్యక్షులు బాణాల రామయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, రైతు సంఘం నాయకులు మొగిలి వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పువ్వాడి రాధాక్రిష్ణ కుమారుడు రామకృష్ణ రజిని దంపతుల కుమార్తె యశస్విని ఓణీల వేడుకలు శుక్రవారం కర్నూలులో వైభవంగా జరిగింది. కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఒంగోలు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, రామారావు, వెంకటేశ్వర్లు, గోళ్ళ వీరబాబు తదితరులు ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

ఆయుష్మాన్ భారత్ పథకం పేదలకు వరం

గుడ్డెపోగు రమేష్

విశాలాంధ్ర-పెద్దారవీడు : దేశంలోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం తీసుకొచ్చిందని మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు,సుంకేసుల సర్పంచి గుడ్డెపోగు రమేష్ అన్నారు. మండలంలోని సుంకేసుల గ్రామంలోని సచివాలయంలో ఆయుష్మాన్ భారత్ డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కార్డులను లబ్దిదారులకు సర్పంచి రమేష్ చేతుల మీదుగా సచివాలయ సిబ్బంది శుక్రవారం పంపిణీ చేశారు. సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ దేశంలోని ఏ ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్పత్రులలో అయినా లబ్దిదారులు ఉచితంగా నాణ్యమైన ఆరోగ్య సేవలు పొందవచ్చుని, ఈపథకం ద్వారా ప్రతి ఏటా ఒక్కో కుటుంబానికి 5 లక్షల వరకు ఉచితంగా వైద్యం పొంద వచ్చని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రోడ్డ పెద్దిరాజు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్డులు 3,842 కార్డులకు గాను2,552 కార్డులు వచ్చాయని, గ్రామంలో ఇంకా ఎవరికైనా పథకంలో లేనివారు ఉంటే గుర్తించి మీ పరిధిలోని ప్రతి ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భారత్ కార్డులు చేయించాలని వాలంటీర్లకు సూచించారు. గ్రామ రెవెన్యూ అధికారి కె.బేబీ,సచివాలయ సిబ్బంది కె.శీను నాయక్,షే ఎక్,అమీర్ భాష,ఎస్. వెంకటేశ్వర్లురెడ్డి, టి.మౌనిక, బి.సుభానమ్మ, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో దీక్షతో మాలలు ధరించిన స్వాములకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పద్మ దంపతులు, కుమారులు తేజ కృష్ణ, చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. 2018 సంవత్సరంలో శాశ్వత అన్నదానానికి దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకట సుబ్బయ్య, గుత్తి వెంకటరాజా కార్యచరణ కొనసాగించగా దారపనేని సహాయ సహకారాలతో 27 లక్షలు శాశ్వత అన్నదానానికి సేకరించామని అయ్యప్ప స్వామి దేవస్థానానికి బంగారు తొడుగు చేయించడానికి దారపనేని తన వంతు విరాళంగా ఒక లక్ష 30 వేల రూపాయలు ఇచ్చారని అయ్యప్ప స్వామి దేవస్థానానికి దారపనేని చంద్రశేఖర్ సహాయ సహకారాలు అజరామమని అభినందించారు. అన్నపూర్ణాదేవికి దారపనేని సమీప బంధువు పచ్చవ వెంగయ్య పూజ నిర్వహించి అన్నదానాన్ని ప్రారంభించారు. అయ్యప్ప స్వామి తీర్థ ప్రసాదం, చిత్ర పటాన్ని పచ్చావ వెంగయ్యకు దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య గుత్తి వెంకటరాజా బహూకరించారు. వాయినేని మాల్యాద్రి, ఓగూరు నరసింహ స్వామి, రాచూరి సురేష్, తిరివీధి హజరత్, పోకనాయుడు, కొలూరి ఖాజా రహంతుల్లా పాల్గొన్నారు.